# పది ప్రశ్నలు

**అలెగ్జాండరునకును హైందవ తార్కికులకును జరిగిన సంవాదము**

గొబ్బూరు
వెంకటానంద రాఘవరావు

అలెగ్జాండరు మహా మహుఁడు దిగ్విజయము చేయుచు హిందూదేశముపై దండెత్తివచ్చి, పురుషోత్తమునితో జీలమ్‌నదీతీరమున పోరి, భరతవీరుల ధైర్యపరాక్రమముల చవిచూచినపిదప అతని సైన్యములు ముందునకు పోనొల్లకుండెను. అందు కాతఁ డెంతో విచారించి, తూర్పుగా మగధదేశముపై వెడలు ప్రయత్నము చాలించుకొని దక్షిణముగా సింధుసముద్రతీరమునకు వెడలుచుండెను. మార్గమున మహావీర్యవంతులగు మల్లనాయకులు అలెగ్జాండరు నెదుర్కొని మహాహవము చేసిరి. వారి కోట లగ్గలుపట్టుదమని అలెగ్జాండరు కొందరుసైనికులతో నిచ్చెనమెక్కి గోడమీదకు వచ్చెను. అంతలో నిచ్చెన విరిగి ముక్కలైపోయెను. మల్లనాయకులు శరవర్షము కురియించిరి. గోడమీద నిలువనోపక అలెగ్జాండ రతిసాహసముతో అటనుండి క్రిందకు దుమికెను. అతడు చూపిన నిరుపమ ధైర్యసాహసములకు మల్లనాయకులు మెచ్చి, నివ్వెరపడి ఒకక్షణ మట్టె స్తంభించి నిలిచి, పిమ్మట నాతనిపై బడి బాహాబాహి పెనగజొచ్చిరి. అలెగ్జాండ రెంతనేర్పుగా పోరినను, మల్లశూరుల కత్తినరుకులకును, ఈటెపోటులకును జంకెను. అతని కవచము తూట్లుపడెను; శరీరమునకు గట్టిగా దెబ్బలు తగులుచుండెను. దూరమునుండి ఒకవిలుకాడు ఆకర్ణాంతము దిగిచి అద్భుతలక్ష్యముతో ప్రయోగించిన దారుణశర మొకటి అతనికవచమును భేదించి, ప్రేగులదిగువ గర్భాశయమున లోతుగా చొచ్చి నిలిచెను. ఆదెబ్బ కతఁడు చలించి, మోకాలూది పడెను. అతనికి తోడ్పడవచ్చిన గ్రీకుయోధు లిరువురిలో నొకనిని మల్లనాయకులు చంపిరి. రెండవవానికి బలమైన గాయములు తగిలెను. అంతలో తెప్పరి, అలెగ్జాండరొక మల్లయోధుని నేలగూల్చెను. ఆలోన నతనికి మరికొన్ని దెబ్బలుతగిలెను. అయినను తూలిపడిపోకుండ అతడు కోటగోడకు వీపుచేర్చి ఆనుకొని, మల్లయోధుల కెదురై నిలబడియేయుండెను. అప్పటి కాతని సైనికులు పరుగునవచ్చి, అతనిని పట్టుకొని క్షేమముగా శిబిరము చేర్చిరి.

అతనికి శరీరముమీద స్మృతి తప్పెను; చనిపోయినా డని సేనలో కింవదంతులుకూడ బయలుదేరెను. అతని గర్భాశయమున చొచ్చిన శరము దారునిర్మిత మగుటచేత వెలుపలనున్న భాగమును శస్త్రచికిత్సకులు రంపములో మెల్లగా, నేర్పుగా కోసివైచిరి; అతి ప్రయాసముతో కవచమును దేహమునుండి వెడలించిరి; ఇక లోపల గ్రుచ్చుకొనియున్న అలుగుమొనను ఊడదీయవలసియున్నది; లోపలిమొన మూడు వ్రేళ్ల వెడల్పున, నాలుగువ్రేళ్లలోతున ఎముకలలోనికి దిగబడియున్నందున దానిని పైకి తీయుట శస్త్రచికిత్సకులకు మిక్కిలి కష్టసాధ్యమయ్యెను. చికిత్సకు లామొన వెడలించునపుడు అలెగ్జాండరు గాఢమూర్ఛలో మునిగి చచ్చినంతపనై, పులినోటిలోని కండవలె మృత్యుముఖము వెడలివచ్చి బ్రతికిబైటపడెను.

ప్రాణముల కపాయము తప్పినను అతడు బహుదినములు అతినీరసస్థితిలో నుండి, జాగ్రత్తగా పథ్యపానములు పుచ్చుకొనుచు, వ్రణము మాన్పుకొనుటకు ఏకాంతముగ నొక్కడును మంచముపై పడియుండెను. ఇంతకాలము ప్రభుని చూడకుండ సైనికులు ఎప్పుడును ఉండలేదు. రాజదర్శనార్థము యోధులందరును అతడున్న శిబిరమును చుట్టుముట్టి అల్లరిచేయసాగిరి. ఆసంగతి తెలుసుకొని, వారి యాతురత మాన్పువాడై అలెగ్జాండరు వదులుగా దుస్తులు ధరించి సేనలకు దర్శనమిచ్చి దేవపూజ చేసి, మరల ఏకాంతమునకు జనెను. సైనికులు తృప్తిపొందిరి.

మల్లయోధులను ఇట్లు తనపై యుద్ధమునకు పురికొల్పి ఇంతమట్టుకు తెచ్చినవారు తత్త్వవేత్తలైన బ్రాహ్మణవిద్వాంసు లని అలెగ్జాండరునకు తెలియవచ్చెను. ఆవిద్వద్బృందములో ఎన్నికగన్న తార్కికుల నొక పదిమందిని వెంటనే అలెగ్జాండరు తన సముఖమున కాహ్వానించెను. వారు వచ్చినపిమ్మట తాను వారిలో నొకొక్కరి నొకొక్క ప్రశ్న

చెప్పిన పదిప్రశ్న లడిగెద ననియు, ఆ ప్రశ్నలకుఒక్కొక్కరే జవాబులీయ వలయుననియు, తనప్రశ్నలకు సరిగా జవాబులు చెప్పలేనివారిలో అధముని మొదట చంపించి, పిమ్మట తక్కిన వారిని చంపింతుననియు నతడు సమయముచేసి, వారిలో వయోవృద్ధు నధ్యక్షుని చేసెను. పిమ్మట నతడు తన కతికఠినము లని తోచిన యీ క్రింది ప్రశ్నలను వరుసగా నడుగుచు రాగా విద్వాంసు లొక్కొక్కరే తగిన జవాబు లిచ్చుచువచ్చిరి.

1. చచ్చినవారా, బ్రతికియున్న వారా అధికసంఖ్యాకు లెవరైయున్నారు?

బ్రతికియున్నవారే అధికసంఖ్యాకులైయున్నారు. చచ్చినవారు లేనే లేరు కనుక వార లున్నవారు కాజాలరు.

4. మా మీది యుద్ధమునకు ఆయోధులను మీ రేల పురికొల్పినారు?

వీరులైనవారో సమర గెల్చి గౌరవముగా జీవించుమని, లేక పిరికిపంద లైనశత్రువున చచ్చి, ఒక్కమారే భయముబారినుండి తప్పించుకుని సుఖపడుమని యుద్ధమునకు పురికొల్పినాము.

5. ఏది ముందు? పగలా, రాత్రియా?

పగలే-ఒక దినము ముందు; రాత్రే-ఒక రాత్రి ముందు.

"ఎందుచేత" అని అలెగ్జాండరు కారణమడుగగా "అగ్రాహ్యప్రశ్నకు దుర్గ్రాహ్యప్రత్యుత్తరము" అని తార్కికుడు మారు పల్కెను.

6. జనానురాగము పొందుటకు మేలుమార్గ మేది?

9. మనుష్యుడు ఎంతకాలము జీవించిఉండుట మంచిది?

"ఇక బ్రతుకకూడదు; చచ్చిపోతే చాలు- బాగుండును" అనిపించేవరకు బ్రతుకుట మంచిది.

అప్పుడు అలెగ్జాండరు అధ్యక్షునివంక తిరిగి "ఏమండీ! వీరి జవాబులను గూర్చి మీ అభిప్రాయ మేమి?" అని అడిగెను.

అధ్య—ఛీ- ఏమీ బాగు లేవు. నన్నడిగితే వీరు ఒకరికంటె ఒకరు పాడుజవాబు లిచ్చినారని నేను చెప్పుచున్నాను.

అలె—అలాగైతే మిమ్మల్నే ముందు కడతేర్చవలసి ఉంటుంది.

అధ్య—అలాగు చేస్తే మీ నిర్ణయమునకు స్వవచన వ్యాఘాతదోషం కలుగుతుంది. చూచుకోండి.

1. వయస్సున నన్నిటికంటె పెద్ద దని చెప్పతగిన దేది ?

భగవంతుడు. భూతభవిష్యద్వర్త మానములను త్రికాలములందును శాశ్వతముగా నుండువా డత డొక్కడే.

2. సమస్తవస్తువులలో మిక్కిలి సొగసైన దేది ?

విశ్వమే. విశ్వముకంటె సొగసైనది భగవంతుని సృష్టిలో మరొకటి లేదు.

3. సమస్తవస్తువులలో గొప్ప దేది ?

ఆకాశము. సృజింపబడిన సమస్తమును అందు ఇమిడియున్నది.

4. అన్నింటిలో చెడక నిలుచున దేది ?

ఆశ. మనుష్యునికి తక్కిన వన్నియు పోయినను ఆశమాత్రముపోదు.

5. అన్నింటిలో మంచిదని చెప్ప వలసిన దేది?

సత్ (Virtue)అది లేనిదేదియును మంచిది కాజాలదు.

6. అన్నింటిలో వేగవంతమైన దేది ?

యోచన. అది ఒక క్షణములో ఎంత దూరమైనను పోగలదు.

7. అన్నింటిలో బలవత్తరమైన దేది ?

అవసరము. అవసరమును బట్టియే మనుష్యు డెంతటి అపాయముల నైన నెదుర్కొని పోరుచున్నాడు.

8. అన్నింటిలో సులభమైనదేది?

ఒకరికి సలహా చెప్పుట.

9. అన్నింటిలో కష్టమైన దేది?

తన్ను తాను తెలిసికొనుట. ఆత్మ వివేకము.

# శ్రీ మేనక నృత్యము

కొమాండూరి వేంకటాచార్యులు

౧. మేలిమి బంగరుసొగసూ
మనసున కింపగు సొబగూ
మేళతాళములు
మేళవించగా
కాళ్లగజ్జెయలు
* కదలియాడగా
చేసిందీ
* * మేనక నృత్యముచేసిందీ

౨. రాధికప్రణయము చూపిందీ
రసికుల హృదయము కరిగిందీ
ముఖకమలంబున
జిరునవ్వొలయగ
జంత్రగాత్రములు
* చెరగిబారగా
చేసిందీ
* * మేనక నృత్యము చేసిందీ.

3. రాగరాగిణుల రక్తిగ గొల్చిందీ
భక్తిభావముల *మీరను మించిందీ
మననాగరికత
తారలు మీటగ
* మీరాబాయి. ఖండాంతరముల
* ఖ్యాతిగడించీ
పోసిందీ
* * విద్యకు జీవము పోసిందీ.